# విజ్ఞాన్స్ విద్యార్థికి పీహెచ్‌డీ

చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన షేక్ సాయిబాబు అనే విద్యార్థికి విజ్ఞాన్స్ యూనివర్సిటీ గురువారం పీహెచ్‌డీ పట్టా అందజేసిందని యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ '' మినరాలజీ అండ్ జియోకెమిస్ట్రీ ఆఫ్ ద సెడిమెంట్స్ ఇన్ రివర్స్ అండ్ యాష్యురీస్ అలాంగ్ ద ఈస్ట్ కోస్ట్ ఆఫ్ ఇండియా'' అనే అంశంపై విద్యార్థి పరిశోధన చేశారని తెలియజేసారు. యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎన్.సత్యశ్రీ, సివిల్ విభాగానికి చెందిన సీనియర్ సైంటిస్ట్ వీ.పూర్ణచంద్రరావులు సంయుక్త గైడ్‌లుగా వ్యవహరించారని వెల్లడించారు. విద్యార్థి తన పరిశోధనలో భాగంగా మొత్తం 3 ఎస్‌సీఐఈ పేపర్లు పబ్లిష్ చేశారని తెలియజేసింది. పీహెచ్‌డీ పట్టా పొందిన షేక్ సాయిబాబును వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

ఫోటోరైటప్ :

పీహెచ్‌డీ పట్టా పొందిన షేక్ సాయిబాబును అభినందిస్తున్న వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు